**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 26.10.2018**

**అక్రమ అరెస్టులను ఖండించండి**

కనీస వేతనాల ముసాయిదా జివోను రద్దు చేయాలని కోరుతూ అన్ని కార్మిక సంఘాల నాయకత్వాన లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించి వస్తున్న నాయకులను కార్యాలయంలోనే అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా వ్యవహరించిన నాయకులను అరెస్టు చేయడం గర్హనీయం.

రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ కార్మికుల వేతనాలను తగ్గిస్తూ అన్ని పనులకు ముసాయిదా జివోలను విడుదల చేసింది. దీనికి కనీస వేతనాల బోర్డును కూడా సంప్రదించలేదు. అన్ని ఎంప్లాయిమెంట్స్‌కు కనీస వేతనాలు 18 వేలు ఉండాలని, ఈ జివోలను రద్దు చేయాలని ట్రేడ్ యూనియన్లు ఉమ్మడిగా లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళారు. లేబర్ కమిషనర్ సానుకూలంగా స్పందించిన తరువాత తిరిగి వెళ్ళే క్రమంలో కార్యాలయం బయటే పోలీసులు అడ్డగించి అరెస్టు చేశారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.గఫూర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పి.ఓబులేశు, నాయకులు ఎ.వి.నాగేశ్వరరావు, డిఎస్‌వి ప్రసాద్, రవీంద్రనాథ్ సహా 30 మందిని దౌర్జన్యంగా అరెస్టు చేసి తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కనీస వేతనాలకోసం కార్మికులు పోరాటాలు చేస్తుంటే పట్టించుకోవడం లేదు. జివోల కాపీలను కార్మిక సంఘాలకు గాని, రిజిస్టర్డ్ యూనియన్లకు గాని పంపలేదు. కనీస వేతనాల సలహా బోర్డును కూడా సంప్రదించకుండా ప్రభుత్వమే ముసాయిదా జివోలను విడుదల చేయడం చట్టాన్ని ఉల్లంఘించడమే.

ప్రభుత్వం తానే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ నిర్బంధానికి పూనుకోవడం సరికాదు. కార్మికుల వేతనాలు పెంచుతున్నామని ప్రచారార్భాటమే తప్ప కార్మికులకు చేస్తున్నది ఏమీ లేదు. ఇటువంటి మోసపూరిత చర్యలు మానుకుని వెంటనే జివోలను వెనక్కు తీసుకోవాలని, కార్మికులకు 18 వేలు కనీస వేతనం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అరెస్టు చేసిన నాయకులను, కార్మికులను తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి